# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

గురువారం 28 డిసెంబర్ 2023 | THURSDAY, DECEMBER 28, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES




వటపత్ర శాయి అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి

# వటపత్రశాయిగా లక్ష్మీనరసింహ స్వామి

8లో..

### రాత్రివేళ వైకుంఠనాథుడి అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు

### గుట్టలో వైభవంగా అధ్యయనోత్సవాలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో ఆళ్వారు దివ్య ప్రబంధ అధ్యయనోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదో రోజు బుధవారం నాలాయిర దివ్య ప్రబంధ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారు ఉదయం వటపత్రశాయిగా, రాత్రి పరమపదనాథుడిగా(వైకుంఠనాథుడు) దర్శనమిచ్చారు. ప్రధానాలయ తిరువీధుల్లో ఉత్సవమూర్తులతోపాటు స్వామివారి అలంకార సేవలను అత్యంత వైభవంగా చేపట్టారు. 12 మంది ఆళ్వారులు రచించిన దివ్య ప్రబంధ పారాయణాలను అర్చకులు, పారాయణదారులు పఠించారు. గురువారం అధ్యయనోత్సవాలకు పరిసమాప్తి పలుకనున్నారు. ఆలయంలో స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా అమ్మవారికి తిరుప్పావై ఘనంగా నిర్వహించారు.

– యాదగిరిగుట్ట, డిసెంబర్ 27



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె. జెండగే




# నేటి నుంచి ప్రజా పాలన

## ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు

4లో..

- రోజుకు రెండు గ్రామాల్లో సభలు
- ఉదయం, మధ్యాహ్నం వేళల్లో నిర్వహణ
- 51 బృందాలతో 1961 కౌంటర్ల ఏర్పాటు
- ప్రశాంత వాతావరణంలో దరఖాస్తులు తీసుకోవాలి
- కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదేశం
- కలెక్టరేట్‌లో ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ద్వారా ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ హనుమంతు కె.జెండగే తెలిపారు. గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అర్హుల నుంచి ప్రశాంత వాతావరణంలో దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశంలో మంత్రులు ప్రజాపాలన కార్యక్రమ అమలుపై దిశానిర్దేశం చేశారని చెప్పారు. రోజుకు రెండు గ్రామాల్లో గ్రామ సభలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో తొలి రోజు 72 గ్రామ సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ)

# మన పోలీస్ భేష్

## పిటిషన్ల పరిష్కారంలో యాదాద్రి జోన్ ముందంజ

- 10,839 పిటిషన్లలో 10,681 పరిష్కారం
- 17,584 ఈ-పెటీ కేసుల్లో 15,495 డిస్పోజ్డ్
- 35జీరో ఎఫ్ఐఆర్‌లు.. 49సైబర్ క్రైమ్ కేసులు
- 620మందికి ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లు
- డయల్ 100కు 32,147 కాల్స్
- భువనగిరి సీసీఎస్‌లో రూ. 84.41లక్షల రికవరీ
- అత్యాచార కేసుల్లో అత్యధికులు స్నేహితులే..
- రాచకొండ పరిధిలో 16,594 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
- వార్షిక నివేదిక -2023లో వెల్లడి

ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో యాదాద్రి జోన్ పోలీసులు ముందంజలో ఉంటున్నారు. ప్రజా సేవలే పరమావధిగా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇదే విషయం రాచకొండ పోలీస్ వార్షిక నివేదికలో వెల్లడైంది. ఈ ఏడాది జోన్ పరిధిలో మొత్తం 10,839 పిటిషన్లు రాగా, 10,681 పిటిషన్లను పరిష్కరించారు. 3890 ఎఫ్ఆర్ఐలు రిజిస్టర్ కాగా, 1633 కేసులను పరిష్కరించారు. ఇక 96 కేసుల్లో శిక్షలు పడగా, 713 నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు. డయల్ 100కు 32,147 వివిధ రకాల కాల్స్ వచ్చాయి. సైబర్ క్రైమ్‌కు సంబంధించి 49 కేసులు నమోదయ్యాయి. 289 మందికి ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఇచ్చారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 16,594 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఇందులో 271 మంది జైలు శిక్ష అనుభవించారు. రూ.3,89,14,176 కోట్ల పెనాల్టీ విధించారు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ)




రాచకొండ పోలీస్ వార్షిక నివేదిక 2023 బుక్‌ను ఆవిష్కరిస్తున్న సీపీ సుధీర్‌బాబు, చిత్రంలో యాదాద్రి డీసీపీ రాజేశ్ చంద్ర

మధ్య పేజీల్లో..

## రైస్ మిల్లుల్లో తనిఖీలు



బీబీనగర్ మండలం భట్టుగూడెంలోని కాదంబరి రైస్ మిల్లులో వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు. జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి

2లో..

- ధాన్యం, బియ్యం వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు
- రికార్డుల్లో ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని సూచన